# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 11-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:142 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఎస్‌బీఐకి జాక్‌పాట్..

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)కు ఊహించని జాక్‌పాట్ తగిలింది. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్)లో పెట్టిన చిన్న పెట్టుబడి, ఇప్పుడు ఆ బ్యాంకుకు సిరుల పంట పండించింది. వలం రూ.1.20 కోట్లతో కొనుగోలు చేసిన వాటా విలువ, స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయిన మూడంటే మూడు రోజుల్లోనే ఏకంగా రూ.7,801 కోట్లకు చేరడం సంచలనం సృష్టిస్తోంది.







## నేడు తెలంగాణలో భారీ వర్షాలు

### 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

- హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ




హైదరాబాద్,ఆగస్టు10,(నిజం చెపుతాం) తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, నాగర్ కర్నూల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇదిలా ఉండగా, నగరంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి పలు కాలనీలు జలమయమయ్యాయి.

## బెంగళూరులో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ

### - బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లతో కలిసి ప్రధాని మోదీ మెట్రో రైడ్

- బెంగళూరు ఎల్లో లైన్ మెట్రో ప్రారంభోత్సవంలో ఆసక్తికర దృశ్యం
- ప్రధాని మోదీతో సీఎం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఆప్యాయ సంభాషణ
- మెట్రోలో ప్రధానికి ఇరువైపులా కూర్చుని ముచ్చటించిన కాంగ్రెస్ నేతలు
- రాజకీయ విమర్శలు పక్కనపెట్టి నవ్వుతూ కనిపించిన నేతలు
- సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫోటోలు, వీడియోలు
- టెక్ హబ్ ఎలక్ట్రానిక్స్ సిటీని కలుపుతూ ఎల్లో లైన్ మెట్రో ప్రారంభం



02

ఆగస్టు10,(నిజం చెపుతాం) కర్ణాటక రాజధాని బెంగళూరులో ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తరచూ తీవ్ర విమర్శలు చేసే కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు... ఆయనతో ఎంతో ఆప్యాయంగా, నవ్వుతూ మాట్లాడటం విశేషం. బెంగళూరులో జరిగిన మెట్రో ప్రారంభోత్సవ వేడుక ఈ అరుదైన సన్నివేశానికి వేదికైంది.ఆదివారం నాడు బెంగళూరులో ఎల్లో లైన్ మెట్రో సేవల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ హాజరయ్యారు.

## హైదరాబాదులో నీటి ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి

### సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు


- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన
- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి



హైదరాబాద్,ఆగస్టు10,(నిజం చెపుతాం) భాగ్యనగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి, హైదరాబాద్‌లోని నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద నీటితో తాము పడుతున్న కష్టాలను స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న రేవంత్ రెడ్డి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.డతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు.

## ప్రపంచం కళ్లకు గంతలు కట్టే ప్రయత్నం పాక్ చేస్తుంది

- భారత్ చేసిన దాడుల్లో ఒక్క యుద్ధ విమానం కూడా దెబ్బతినలేదన్న పాక్ రక్షణ మంత్రి అసిఫ్
- భారత ఎయిర్ చీఫ్ మార్షల్ వ్యాఖ్యలను ఖండించిన అసిఫ్
- భారత ఎయిర్ చీఫ్ మార్షల్ వ్యాఖ్యలకు పాక్ స్పందన



02

## సాగర్‌కు కొనసాగుతున్న వరద

- మరోసారి గేట్లు ఎత్తి నీటి విడుదల
- సాగర్ జలాశయానికి 65,827 క్యూసెక్కుల వరద నీరు
- సాగర్ ఔట్ ఫ్లో 60,644 క్యూసెక్కులు
- పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులకు చేరుకున్న సాగర్ జలాశయం



ఆగస్టు10,(నిజం చెపుతాం) ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణానదిలో వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం అధికంగా వస్తోంది. దీంతో ప్రాజెక్టు యొక్క రెండు క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులకు, నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలకు చేరింది. నాగార్జున సాగర్ జలాశయానికి ఇన్ ఫ్లో 65,827 క్యూసెక్కులుగా ఉండగా, ఔట్ ఫ్లో 60,644 క్యూసెక్కులుగా నమోదైంది.

## చిన్న పట్టణాలకు ఐటీ విస్తరణను కొనసాగించాలి


- ఆదిలాబాద్ ఐటీ టవర్ నిర్మాణంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందన
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే టైర్-2 నగరాల్లో ఐటీ హబ్‌లకు శ్రీకారం
- స్థానిక యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా ఐటీ టవర్ల నిర్మాణం



హైదరాబాద్,ఆగస్టు10,(నిజం చెపుతాం) చిన్న పట్టణాలకు ఐటీ రంగాన్ని విస్తరించే విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన కృషిని కొనసాగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ఆకాంక్షించారు.ఆదివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందిస్తూ, "కేసీఆర్ ప్రభుత్వ హయాంలో టైర్-2 నగరాలకు ఐటీని తీసుకెళ్లడం మా ప్రాధాన్యతగా ఉండేది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు.

## ట్రంప్-పుతిన్ భేటీ కొందరికి నచ్చడం లేదు

- యుద్ధం ఆగడం ఇష్టం లేని దేశాలు అంతరాయం కల్పించే ప్రయత్నాలు చేస్తున్నాయన్న రష్యా
- 15న అమెరికా, రష్యా అధ్యక్షులు కీలక భేటీ
- పుతిన్, ట్రంప్‌ల భేటీని ధ్రువీకరించిన క్రెమ్లిన్



ఆగస్టు10,(నిజం చెపుతాం) రష్యా %-% ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భాగంగా ఈ నెల 15న అమెరికాలోని అలాస్కాలో దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల భేటీ జరగనుంది. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా వెల్లడించారు.ఈ క్రమంలో స్పందించిన రష్యా.. వీరి భేటీకి అంతరాయం కలిగించేందుకు కొన్ని దేశాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని పేర్కొంది. దీని కోసం రెచ్చగొట్టే ప్రకటనలు, తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నాయని రష్యా ఆరోపించింది.

## మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలోని హెలిప్యాడ్ లో దిగిన తెలంగాణ మంత్రులు

### స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హరిప్రసాద్

- ప్రైవేటు కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు
- జనసేన పార్టీ కార్యాలయం హెలిప్యాడ్‌లో దిగిన హెలికాప్టర్
- ఉప ముఖ్యమంత్రి భట్టి బృందానికి పవన్ కల్యాణ్ తరఫున స్వాగతం
- భట్టితో పాటు మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు



02

## ప్రజల అవసరాలు తీర్చేందుకు కృషి

### డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: ఖమ్మం జిల్లా( మధిర నియోజకవర్గంలోని వంగవీడులో ఆదివారం 630.30 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనలో డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

## వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది

### జడ్పీటీసీ ఉప ఎన్నికలపై జగన్ స్పందన

- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలు
- సీఎం చంద్రబాబుపై జగన్ తీవ్ర ఆరోపణలు
- అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికలను హైజాక్ చేస్తున్నారని విమర్శ

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నారని, కుట్రలు, దాడులు, అబద్ధాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఎన్నికలను హైజాక్ చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాలు, కొందరు అధికారులు, పోలీసులు కలిసి ఈ కుట్రను అమలు చేస్తున్నారని విమర్శించారు.



# భారత ఎయిర్ చీఫ్ మార్షల్ వ్యాఖ్యలకు పాక్ స్పందన

భారత్‌పై పాకిస్థాన్ మరోసారి తన అక్కసు వెళ్లగక్కింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను భారత సైన్యం కూల్చేసినట్లు ఇటీవల భారత వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ స్పందించారు. భారత్ చేసిన దాడుల్లో పాకిస్థాన్‌కు చెందిన ఒక్క యుద్ధ విమానం కూడా దెబ్బతినలేదని ఆయన అన్నారు. తాము అంతర్జాతీయ మీడియాకు వివరాలు వెల్లడించామన్నారు. మూడు నెలలుగా ఎలాంటి వాదనలు లేవని, ఇంత ఆలస్యంగా చేసిన వాదనలు నమ్మశక్యంగా లేవని పేర్కొన్నారు. ఉగ్రవాద శిబిరాలను భారత్ నేలమట్టం చేసినప్పటికీ తమ సైన్యానికి సంబంధించి ఒక్క విమానం కూడా దెబ్బతినలేదని బుకాయిస్తూ ప్రపంచం కళ్లకు గంతలు కట్టే ప్రయత్నం పాక్ చేసిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఇటీవల బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన గగనతల రక్షణ వ్యవస్థ ఎస్ %-% 400 క్షిపణి వ్యవస్థలు సమర్థవంతంగా పని చేశాయన్నారు. పాక్ ప్రధాన ఎయిర్ ఫీల్డ్‌లలో షహబాజ్ జకోబాబాద్ స్థావరం సగానికి పైగా దెబ్బతిందని, కనీసం ఐదు యుద్ధ విమానాలు తీవ్రంగా దెబ్బతిన్నాయనే అంచనాకు వచ్చామని సింగ్ వెల్లడించారు. పక్కా యాక్షన్ ప్లాన్‌తో ఆపరేషన్ చేపట్టామని, కేవలం 80 నుంచి 90 గంటల్లోనే లక్ష్యాలను సాధించామని వెల్లడించారు. యుద్ధం ఇలానే కొనసాగితే భారీ మూల్యం తప్పదని దాయాదికి అర్థమైందని, అందుకే కాళ్లబేరానికి రావడం జరిగిందని సింగ్ అన్నారు.

# బెంగళూరులో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ

ఈ సందర్భంగా ఆర్వీ రోడ్ మెట్రో స్టేషన్‌లో ప్రధానికి స్వాగతం పలికిన సీఎం సిద్ధరామయ్య.. పుష్పగుచ్ఛం అందిస్తూ ఆయన చేతిని పట్టుకుని ఆప్యాయంగా పలకరించారు. ఇక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అయితే, ప్రాజెక్టు వివరాలను ప్రధానికి ఎంతో ఉత్సాహంగా వివరించారు. కార్యక్రమం పూర్తయ్యాక ముగ్గురు నేతలు కలిసి కొత్త మెట్రో రైలులో ప్రయాణించారు. ఆర్వీ రోడ్ స్టేషన్ నుంచి బొమ్మనహళ్లి వరకు సాగిన 19.15 కిలోమీటర్ల ఈ ప్రయాణంలో ప్రధాని మోదీకి ఇరువైపులా సిద్ధరామయ్య, శివకుమార్‌లు కూర్చున్నారు. ప్రయాణమంతా ముగ్గురూ ఎంతో సరదాగా ముచ్చటించుకున్నారు. డీకే శివకుమార్ మెట్రో రైలు నుంచి బయటకు చూపిస్తూ ప్రధానికి పలు విషయాలు వివరిస్తున్న దృశ్యాలు కనిపించాయి. నేతల మధ్య నవ్వులు విరిశాయి. రాజకీయ వైరాన్ని పక్కనపెట్టి వారు ఇలా కలిసిపోయి ముచ్చటించుకోవడం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముందు ప్రధాని మోదీ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం ఎల్లో లైన్ మెట్రో సేవలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్గం బెంగళూరు సెంట్రల్ డిస్ట్రిక్ట్‌ను టెక్ హబ్ అయిన ఎలక్ట్రానిక్స్ సిటీతో కలుపుతుంది. ప్రధానితో పాటు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థినులు, 8 మంది చిన్నారులు, 8 మంది మెట్రో కార్మికులకు ఈ రైలులో ప్రయాణించే అవకాశం దక్కింది. ప్రయాణంలో వారితో కూడా ప్రధాని ముచ్చటించారు.

# మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయంలోని హెలిప్యాడ్ లో దిగిన తెలంగాణ మంత్రులు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి అద్దం పట్టే ఆసక్తికర పరిణామం ఆదివారం మంగళగిరిలో చోటుచేసుకుంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రత్యేక హెలికాప్టర్‌లో మంగళగిరి వచ్చారు. వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నేరుగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి ఉన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తరఫున శాసనమండలిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పి. హరిప్రసాద్, ఇతర జనసేన నాయకులు తెలంగాణ మంత్రులకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారంతా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన తర్వాత తెలంగాణ మంత్రులు తిరుగు ప్రయాణమయ్యేందుకు తిరిగి జనసేన కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా వారితో కలిశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా పంపిన, తెలుగు సంస్కృతికి ప్రతీకలైన కొండపల్లి బొమ్మల జ్ఞాపికలను తెలంగాణ మంత్రులకు బహూకరించి జనసేన నాయకులు వీడ్కోలు పలికారు.

# డిండి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో అప్రెంటిస్ మేళా

**- నల్గొండ జిల్లా మరియు నాగర్ కర్నూల్ జిల్లా యువకులకు అవకాశము -ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ**




డిండి, ఆగస్టు10 నిజంచెపుతాం:డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో నల్గొండ జిల్లా మరియు నాగర్ కర్నూల్ జిల్లా డిండి పరిసర గ్రామీణ ప్రాంత యువతీ యువకులు 18 సంవత్సరాల వయసుగల ఐటిఐ చదువుకున్న నిరుద్యోగుల కొరకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా ఈనెల 11వ తేదీన ఉదయం 10:00 నుండి డిండి ప్రభుత్వ ఐటిఐ నందు అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అప్రెంటిస్ నేలలో పలు గుర్తింపు పొందిన కంపెనీలు పాల్గొంటాయి అప్రెంటిస్ మేళాలో ఎంపికైన వారికి అప్రెంటిస్ యాక్ట్ ప్రకారం ఉంటుంది ఈ అప్రెంటిస్ మేళాకు వచ్చే అభ్యర్థులు వారి అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ ప్రొఫైల్ మరియు సర్టిఫికెట్ జిరాక్స్ సెట్ తీసుకొని రావాలని వివరాలకు 970 5182 677 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# వర్షంలో కూడా వనభోజనాలకు వెళ్ళిన పల్లెర్ల గ్రామస్తులు

ఆత్మకూర్(ఎం) ఆగస్టు 10(నిజం చెపుతాం) శ్రావణవాసం సందర్భంగా పల్లెర్ల గ్రామంలో గ్రామ దేవతలను పూజించి వనభోజనాలు చేశారు. వారు మాట్లాడుతూ అలా పూర్వం మహర్షులు ఆచరించిన శ్రావణమాసం సందర్భంగా వనభోజనాలు ఇప్పటికి ఏర్పాటు చేసుకుంటున్నాం నలుగురితో కలిసి ఆనందిస్తున్నాం ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం ఆరోగ్యం సందేశాన్ని హార్దిక భోజనాలు మనకు చాటు చెబుతున్నాయి దేశ సంస్కృతి సాంప్రదాయాలను హైందవ ధర్మ మార్గాన్ని అనుసరించి అనాదిక వస్తున్న దీనినే శ్రావణమాసం వనభోజనాలుగా పిలుస్తామని తెలిపారు. వర్షంలో కూడా మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తున్నాం అని అన్నారు. ఈ వనభోజనాల్లో పాల్గొన్న ఎడ్ల



సాయిబాబ అనిత,దంపతులు,కొమ్ము రమేష్ అనిత, కొమ్ము మచ్చగిరి,అనిత కొమ్ము రాజు సుచరిత తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముత్యాలమ్మ , మారెమ్మ బోనాలు

నాగారం ఆగస్టు 10. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట,పస్తాల,ఫణిగిరి ,పసునూరు, మామిడిపల్లి, డీ కొత్తపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ, మారెమ్మ తల్లి బోనాల పండుగ ప్రజలంతా సమిష్టి ఐక్యతతో అమ్మలగన్న అమ్మ, ముత్యాలమ్మ, కోరి మొక్కితే కొంగుబంగారంగా అభయమిచ్చే తల్లి ముత్యాలమ్మకు , మారెమ్మకు బోనాలతో, నైవేద్యాలతో, ఊరునంత చల్లంగా చూడమని, తల్లి దీవెనలతో పిల్లాపాపలతో కుటుంబాలంత సుఖసంతోషాలతో మళ్లీ శ్రావణమాసం వచ్చే వరకు ముత్యాలమ్మ, మారమ్మ తల్లి కాపాడాలని, బోనాలు ఎత్తుకొని, డప్పుల దరువుల వాయిద్యాలతో, ఎడ్లబండ్లు , ట్రాక్టర్ లు,శివసత్తుల ఆటలతో,కొబ్బరికాయలతో, పసుపు కుంకుమలతో, గ్రామ ప్రజలు బోనాలను అమ్మవారికి



సమర్పించిప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భూ కబ్జాదారుల నుండి మమ్ములను కాపాడండి

**- జిల్లా ఎస్పీకి, కలెక్టర్కు విజ్ఞాపన చేస్తున్న పుచ్చకాయల రామకృష్ణ.**
**- పాసుబుక్కు కూడా లేకుండా భూమి మా నాన్న పేరు మీద ఉంటే రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారు.**
**- ఇప్పటికీ 253/11 సర్వేనెంబర్ గల పట్టా భూమి మా కుటుంబ ఆధీనంలోనూ ఉంది.**
**- మహబూబాబాద్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో వేరే ఒకరి పేరు మీద రిజిస్ట్రేషన్ అయింది.**



మహబూబాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 10, (నిజం చెబుతాను న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని అనంతరం రోడ్డు నందు కొత్త మునిసిపాలిటి ఆఫీస్ వెనుక మా తాతల కాలం నాటి 253/11 సర్వే నెంబర్ పట్టాభూమి మా కుటుంబం ఆధీనంలోనే ఉంది. రికార్డులలో మా నాన్న పేరు ఉండి, మా తాత పేరులో చిన్న తప్పు ఉంటే దాదాపు నాలుగు ఏళ్లుగా రెవెన్యూ ఆఫీస్ వెంట పేరు సరి చేసుకోవడం కోసం తిరుగుతూ ఉన్న మా తాత పేరు సరి చేయలేదు. నాకు పాస్ బుక్ ఇవ్వలేదు. కానీ, ఇదే పట్టా భూమి 253/11 సర్వే నెంబర్ గల భూమికి వేరే ఒక భూకబ్జా దారుడికి మహబూబాబాద్ లోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో గత ఏడాది రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. పాస్ బుక్కు కూడా లేకుండా, భూమి మా నాన్నగారి పేరు మీద ఉంటే, ఆ భూమికి పాస్ బుక్ లేకుండా, నాలా కన్వర్షన్ లేకుండా, ఆ భూమికి అతనికి ఎలాంటి సంబంధం లేకుండా లక్షణంగా రిజిస్ట్రేషన్ కూడా జరిగిపోయింది. రెవెన్యూ రికార్డులలో అతని పేరు లేకుండా అతనికి పాస్ బుక్ లేకుండా నాలా కన్వెర్షన్ కాకుండా, మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఎలా రిజిస్ట్రేషన్ జరిగిందో అంతుబట్టని విషయం. ఇప్పటికైనా మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారులు భూకబ్జా దారులపై ఉక్కు పాదం మోపి, వారిపై చర్యలు తీసుకోవాలని, భూకబ్జాదారులు పేదవాళ్లను , ఆడవాళ్లను, వితంతువులనుసైతం ఇబ్బందులకు గురి చేస్తున్న వీరిబారి నుండి పేదవారిని రక్షించాలని కోరుతున్నాను. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ తమ జిల్లా కార్యాలయాల్లో ఇలాంటి తప్పులు ,అక్రమాలు జరుగుతుంటే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నా భూమి తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న అతని రిజిస్ట్రేషన్ ను నిలుపుదల చేయాలని, సంబంధిత అధికారులను కోరుతున్నాను. భూకబ్జాదారలపై చర్యలు తీసుకోవాలని, ఇదే విషయమై త్వరలోనేటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుందని పుచ్చకాయల రామకృష్ణ. తెలంగాణ ఉద్యమకారుడు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఫలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి

**- కోదాడ నియోజకవర్గ ప్రజలకు తీపి కబురు**
**- కోదాడ కేంద్రానికి జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు**
**- కే.ఆర్.ఆర్ కళాశాల సమీపంలో 19.12 ఎకరాలలో శాశ్వత భవనం ఏర్పాటు**
**- భవన నిర్మాణానికి 50 కోట్లు మంజూరు**
**- గ్రామీణ ప్రతిభావంతులకు ఉచిత నాణ్యమైన సి.బి.ఎస్.ఇ విద్య**



కోదాడ, ఆగస్టు 10 ( నిజం చెపుతాం న్యూస్ )గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ ఉండి వెనుకబడి పోతున్న విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన సి.బి.ఎస్.ఇ విద్యను అందించేందుకు గాను కోదాడ నియోజకవర్గ కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు అయ్యింది. స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ రెడ్డి అభ్యర్థన మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 50 కోట్ల నిధులతో కోదాడ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయించాలని పట్టుబట్టి మరీ సాధించారుకోదాడ నియోజకవర్గ కేంద్రంలోనీ బాలాజీనగర్ ప్రాంతంలో ఉన్న కే. ఆర్. ఆర్. కళాశాల సమీపంలో 19.12 ఎకరాల విస్తీర్ణంలో ఈ జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ భారతాన్ని అక్షరాస్యతలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 1986 లో జవహర్ నవోదయ విద్యాలయల వ్యవస్థను ప్రారంభించిన విషయం విదితమే. ఆరు నుండి 12 వరకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఉచిత భోజనం, వసతి, భోజనం పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించి అక్షరాస్యత లో భారతదేశాన్ని సింహ బాగంలో ఉంచాలి అన్నది దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సంకల్పం అన్నది యావత్ భారతదేశానికి తెలిసిందే. గ్రామీణ భారతంలో ప్రతిభ ఉండి చదువుకు అవకాశాలు లేని విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసే ఈ విద్యాసంస్థల ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించిన విషయం అందరికీ తెలిసిందే,అటువంటి ప్రతిష్టాత్మకమైన నవోదయ జవహర్ విద్యాలయాన్ని కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ అభ్యర్థన మేరకు రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పట్టుబట్టి కేంద్రాన్ని ఒప్పించి సాధించడం అభినందనియమని ఈ ప్రాంత విద్యాధికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్థానిక ఎన్నికల్లో నిధులిచ్చే పార్టీకే ఓట్లు..: పోకల



గరిడేపల్లి : గ్రామపంచాయతీ, స్థానిక సంస్థల అభివృద్ధికి నిధులందిస్తున్న భారతీయ జనతా పార్టీకే ఓట్లు వేసి ఆశీర్వదించాలని భాజపా సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు కోరారు.. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 65 ఏళ్ల దౌర్భాగ్య పాలనను తూలనాడుతూ నరేంద్ర మోడీ సారాధ్యంలోని భారతీయ జనతా ప్రభుత్వం గ్రామాలలో దేదీప్యమైన అభివృద్ధిని కొనసాగిస్తుందన్నారు. మసక బారిన ఖాన్ గ్రేస్ చరిత్రను కాలరాస్తూ ఇంటింటికి అనేక సంక్షేమాలందించిన ఘనత బాజాపాది అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం, మురుగు కాలువలు ఆధునికరణ, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లు, మైగ్రేషన్ షెడ్లు, రైతు వేదికలు, పాఠశాలఆధునికరణ వసతులు, క్రీడా ప్రాంగణాలు, పల్లె దవఖానలు, ఎల్ఈడి బుగ్గల తో విద్యుత్తు ఆధునికరణ, గ్రామపంచాయతీ బిల్డింగులు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, ఉపాధి హామీ పనులు, ఇంటింటికి ఉచిత రేషన్ బియ్యం, ఉజ్వల గ్యాస్ యోజన, అంగన్వాడీలకు పౌష్టికాహారం, రైతులకు ఎరువులపై సబ్సిడీ, ఎకరాకు 6000 కిసాన్ సామ్మాన్ నిధి యోజన, మత్స్యకారులకు చేయూత, బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్ లలో ప్రజా ప్రయోజన అనేక స్కీములు ప్రవేశపెట్టి భారత జాతికి వెన్నుముకగా నిలుస్తున్న భారతీయ జనతా పార్టీకి యావత్ ప్రజానికం అండగా నిలూస్తుందన్నారు. స్థానిక ఎన్నికల్లో దుష్ట ఖాన్ గ్రేస్ కు శిక్ష తప్పదని, భాజాపా విజయపరంపర ఖాయమన్నారు..

# హర్ ఘర్ తిరంగా మరియు తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్**



హుజూర్ నగర్ ఆగస్టు 10 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షతన పట్టణ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మరియు బొలిశెట్టి కృష్ణయ్య మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాబోయే స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా మరియు తిరంగా యాత్ర లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ కూడా తమ తమ ఇండ్లపై జాతీయ జెండాలను ఎగురవేసి మన జాతీయతను చాటే ఈ కార్యక్రమం ద్వారా పహల్ గామ్ ఉగ్రదాడికి నిరసనగా సరిహద్దుల్లో ఉన్న సైనికులకు మనో ధైర్యంగా నిలబడాలని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని ప్రతి వార్డులో కూడా తిరంగా యాత్ర లను నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, గుండా నాగరాజు, బలవంత్ సింగ్ సాధనాల నాగరాజు కనకయ్య, పోతురాజు విజయ్, గందూరి నరసింహారావు మరియు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి బోనమెత్తిన....ఏఎంసి భాగం



కల్లూరు ఆగస్టు 10 (నిజం న్యూస్) కల్లూరు మున్సిపాలిటీ పట్టణంలో రామనగర్ కాలనీ నందు కాలని వాసులు శ్రావణ మాసంలో పవిత్రంగా జరుపుకొనే ముత్యాలమ్మ తల్లి పండుగ వేడుకల్లో పాల్గొని వారి ఆచారాల్లో అనుసారంగా కాలనీ మహిళలతో కలిసి తల్లికి మొక్కి బోనమెత్తిన కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజచౌదరి. ఈ కార్యక్రమంనికి వచ్చిన కాలనీ పెద్దలు కుంచాల వీరయ్య, గురవయ్య, తమ్మిశెట్టి దుర్గారావు, తదితరులు వచ్చిన కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో లక్కినేని కృష్ణ, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, ఏనుగు సత్యంబాబు, మైనార్టీ నాయకులు ఎస్కే ఉస్మాన్, పెద్దబోయిన శ్రీను,తురాబ్ అలీ, రాజబోయిన శ్రీను, పొన్నూరు వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీను, తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకి పొంగులేటి ఆత్మీయ భరోసా అందజేత



పాలేరు, ఆగస్టు 10 ( నిజం చెపుతాం న్యూస్ కూసుమంచి మండలంలోని లోక్యతండ,కోక్యాతండా, జిల్ల చెరువు, గంగ బండ తండా,గట్టుసింగారం, గోరిలపాడు తండా,నాయకేన్ గూడెం, గైగోలపల్లి, జుజ్జులరావుపేట, గ్రామాల్లో అనారోగ్య కారణాలతో మరణించిన కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద 10,000/వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, సెట్ రామ్ నాయక్, కంచర్ల జీవన్ రెడ్డి, లింగారెడ్డి, నెల్లూరి వీరభద్రం, పెంద్ర అంజయ్య,రాములు,వడిత్య లోక్య నాయక్, మాజీ సర్పంచలు శ్యాంసుందర్ రెడ్డి, చాట్ల పరశురాం ,పాండ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంచర్ల సుధీర్ రెడ్డి,మొక్క ఉపేందర్, మరియు , అంబాల లింగయ్య, బాసు నాయక్, భీష్మ చారి, లక్ష్మారెడ్డి, కనతాల నాగయ్య, శేఖర్ రెడ్డి ,గోపి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉచితంగా గిరిజనులకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ...




భద్రాచలం ఆగస్టు 10 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: పాల్వంచఈనెల 13 వరకు గడువు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గిరిజన విద్యార్థులకు గుడ్ న్యూస్ ప్రకటించింది. విద్యలో వెనుకబడ్డ ఆదివాసి విద్యార్థులకు ఉ చితంగా విద్యను అందించాలని నిర్ణయించినట్లు వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గంటాచక్రపాణి తెలియజేశారు అని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ మరియు కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలియజేశారు. డిగ్రీ కోర్సుకు రూ.3200 ఫీజు ఉ ంటుందని, గిరిజన విద్యార్థులకు భారం కాకూడదని కేవలం రూ 500 నామమాత్రపు ఫీజు తోనే అడ్మిషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశానికి కావలసినటువంటి అర్హతలు%్ా% రెగ్యులర్ ఇంటర్మీడియట్ మరియు ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులు ,పాలిటెక్నిక్, ఐ.టి.ఐ మరియు రెండు సంవత్సరాల డిప్లమా కోర్సులు పాసైన విద్యార్థులు ఈ డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి అర్హులు.ఫీజులు ఆన్లైన్ ద్వారా %ఒఒ.ఎతుశబశఅశ్రఅవ.ఱఅ% చెల్లించవలెనని వివరాలకు 7382929727 సంప్రదించాలని సూచించారు. ఆన్లైన్లో దరఖాస్తు చేయడానికి చివరి తేదీ ది 13. 8.2025..

# మా తెలుగు తల్లికి మల్లెపూదండ రచయిత శంకరంబాడి సుందరాచారి జన్మదినం

## - సందర్భంగా ప్రత్యేక కథనం




ఆగస్టు 10 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి గోగులు వెంకటేశ్వర్లు

శంకరంబాడి సుందరాచారి (ఆగష్టు 10/1914 ఏప్రిల్ 8/ 1977) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయితఝజీవిత విశేషాలుసుందరాచారి,1914 ఆగష్టు 10 న తిరుపతిలో జన్మించాడు అతని మాతృభాష తమిళం%ళి1ఠ% మదనపల్లెలో బిసెంట్ థియొసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివాడు చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవాడు బ్రాహ్మణోచితములైన సంధ్యావందనము వంటి పనులు చేసేవాడు కాదాయన తండ్రి మందలించగా జంధ్యాన్ని తెంపివేసాడు తండ్రి మందలింపునకు కోపగించి పంతానికి పోయి, ఇంటి నుండి బయటికి వెళ్ళి పోయాడుభుక్తి కొరకు ఎన్నో పనులు చేసాడు తిరుపతిలో హొటలు సర్వరుగా పనిచేసాడు రైల్వే స్టేషనులో కూలీగా కూడా పనిచేసాడు ఆంధ్ర పత్రికలో అచ్చుదోషాలు దిద్దేవాడిగా, ఉపాధ్యాయుడిగా పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్య భరితమైన పనులు చేసాడాయనఅమితమైన ఆత్మవిశ్వాసం ఆయనకు ఒకసారి ఏదైనా పని వెతుక్కుందామని మద్రాసు వెళ్ళాడు ఆంధ్ర పత్రిక ఆఫీసుకు వెళ్ళిపని కావాలని అడిగాడు దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వర రావు పంతులు నీకు తెలుగు వచ్చా అని అడిగాడు దానికి సమాధానంగా మీకు తెలుగు రాదా అని అడిగాడు నివ్వెర పోయిన పంతులుతో నేనిప్పటి వరకు తెలుగు లోనే కదా మాట్లాడాను అందుకే మీ ప్రశ్నకు సమాధానం ఎలా ఇవ్వాలో తెలియ లేదు అని అన్నాడు ఆంధ్ర పత్రికలో ఉద్యోగం చేస్తుండగా ఒక ప్రముఖునిపై పద్యం వ్రాయవలసి వచ్చింది నేను వ్యక్తులపై పద్యాలు వ్రాయను అని భీష్మించుకుని,దాని కోసం ఆ ఉద్యోగాన్ని కూడా వదులుకున్నాడు సుందర చారి గొప్ప కవి పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైనది కవితా ప్రక్రియ పద్యాలలోను తేటగీతి ఆయన ఎంతో ఇష్టపడ్డ చందస్సు తేటగీతిలో ఎన్నో పద్యాలు రాశారు ఆంధ్ర ప్రదేశ్ గీతమైన మా తెలుగు తల్లికి పాట కూడా తేటగీతిలో రాసినదే ఈ పద్యం ఆయన రచనలలో మణిపూస వంటిది రాష్ట్ర చారిత్రక సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించిన నాలుగు పద్యాలు అవి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించి గౌరవించింది తరువాత విద్యాశాఖలో పాఠశాల పర్యవేక్షకుడిగా పనిచేసాడు నందనూరులో ఉండగా ఒకసారి పాఠశాల సంచాలకుడు వచ్చాడు ఆ సంచాలకుడు సుందరాచారిని బంట్రోతుగాను,బంట్రోతును సుందరాచారిగాను పొరబడ్డాడు దానికి కోపగించి, సుందరాచారి ఆ ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేసాడుప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్య వేదమ్మాళ్ మనోవ్యాధిగ్రస్తురాలైన కారణంగా ఆయన వేదన చెంది,జీవిత చరమాంకంలో ఒక రకమైన నిర్లిప్త జీవితం గడిపాడు తాగుడుకు అలవాటు పడ్డాడు%ళి2ఠ% సుందరాచారి1977 ఏప్రిల్ 8 న తిరుపతి,గంగుంద్ర మండపం వీధిలో నివాసముంటున్న ఇంట్లో మరణించాడు.

# ముత్యాలమ్మ తల్లి బోనాలు ఎత్తిన మున్నూరుకాపు ఆడపచులు

పాలేరు, ఆగస్టు 10 ( నిజం చెపుతాం న్యూస్ ) ముత్యాలమ్మ 101 గ్రామదేవత స్వరూపాల్లో ముత్యాలమ్మ ఒకరు ఖమ్మం జిల్లా ముదిగొండ గ్రామ దేవతైన శ్రీముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించడం అనేది తెలంగాణలో ఒక సంప్రదాయంగా ఎప్పట్నుంచో వస్తోంది. గ్రామ దేవతను పూజించడం, అమ్మవారి ఆశీర్వాదాలు స్వీకరించడం అనవాయితీ. కోలాహలం, మేళ తాళాలు, భాజబజంత్రీల నడుమ ఇంటి కొత్త కోడళ్లు, ఆడపచులు బోనాలు ఎత్తుకున్నారు. ఆదివారం మున్నూరుకాపు ముదిగొండ గ్రామ అధ్యక్షుడు చెరుకూరి ఉపేందర్ ఆధ్వర్యంలో మున్నూరుకాపులు ఐఖమత్యంగా ఇంటింటి నుంచి ఆడపచులు బోనాలు ఎత్తుకున్నారు. సంప్రదాయంగా ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు ర్యాలీగా అత్యంత భక్తి శ్రద్ధలతో మున్నూరుకాపు మహిళామణులు నృత్యాలు చేశారు. దారి మధ్యలో ఊరి నడిబొడ్డున ఉన్న బొడ్రాయి వద్ద, కట్టమైసమ్మ అమ్మవారి వద్ద, బ్రహ్మంగారి దేవాలయం వద్ద భక్తులు పెద్ద ఎత్తున సందర్శించుకున్నారు. కొబ్బరికాయలు కొట్టారు. ఈ పండుగలో భక్తులు బోనాలను దేవికి సమర్పించారు. కొత్త కుండలలో బియ్యం, పసుపు, ఇతర నైవేద్యాలు వండి వార్చి దేవికి సమర్పించి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. ప్రాచీన కాలంలో తట్టు, పొంగు, ఆటలమ్మ వంటి వ్యాధులు రాకుండా ముత్యాలమ్మ పూజించే వారు. కానీ, కోవిడ్-19 నేపథ్యంలో భవిష్యత్తులో అలాంటి మహమ్మారులు, వేరియంట్ల నుంచి కాపాడాలని కోరుకున్నారు. ఈ ఏడాది ఎలాంటి ప్రకృతి విపత్తులు సంభవించకుండా మంచి వర్షాలు కురవాలని, వ్యవసాయ పంటలు అధిక దిగుబడులు ఇవ్వాలని, భక్తులు అమ్మవారిని మొక్కుకున్నారు. పాడి - పంట వృద్ధిలోకి వచ్చి రైతులకు మంచి ఆదాయాలు రావాలని ఆకాంక్షించారు. చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా అన్ని వయస్సుల అతివలు, ప్రత్యేకించి పురుషులు, యువత సైతం అత్యంత సంతోషంగా గడిపారు. వివాహానంతరం అత్తివారింటి వెళ్లిన, వృత్తి, వ్యాపకాలు, దూర ప్రాంతాల్లో ఉండే మహిళా సోదరీమణులు కనీవినీ ఎరుగతి రీతిలో ఒక రోజు ముందే స్వగ్రామాలకు విచ్చేసి తమ సోదరులకు రక్షాబంధన్ కట్టేసి ప్రేమను చాటుకున్నారు. కుటుంబంతో కలిసి సంతోషంగా గడిపి పాత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు.

# ముత్యాలమ్మ తల్లి బోనాలు ఎత్తిన మున్నూరుకాపు ఆడపచులు





పాలేరు, ఆగస్టు 10 ( నిజం చెపుతాం న్యూస్ ) ముత్యాలమ్మ 101 గ్రామదేవత స్వరూపాల్లో ముత్యాలమ్మ ఒకరు ఖమ్మం జిల్లా ముదిగొండ గ్రామ దేవతైన శ్రీముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించడం అనేది తెలంగాణలో ఒక సంప్రదాయంగా ఎప్పట్నుంచో వస్తోంది. గ్రామ దేవతను పూజించడం, అమ్మవారి ఆశీర్వాదాలు స్వీకరించడం అనవాయితీ. కోలాహలం, మేళ తాళాలు, భాజబజంత్రీల నడుమ ఇంటి కొత్త కోడళ్లు, ఆడపచులు బోనాలు ఎత్తుకున్నారు. ఆదివారం మున్నూరుకాపు ముదిగొండ గ్రామ అధ్యక్షుడు చెరుకూరి ఉపేందర్ ఆధ్వర్యంలో మున్నూరుకాపులు ఐఖమత్యంగా ఇంటింటి నుంచి ఆడపచులు బోనాలు ఎత్తుకున్నారు. సంప్రదాయంగా ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు ర్యాలీగా అత్యంత భక్తి శ్రద్ధలతో మున్నూరుకాపు మహిళామణులు నృత్యాలు చేశారు. దారి మధ్యలో ఊరి నడిబొడ్డున ఉన్న బొడ్రాయి వద్ద, కట్టమైసమ్మ అమ్మవారి వద్ద, బ్రహ్మంగారి దేవాలయం వద్ద భక్తులు పెద్ద ఎత్తున సందర్శించుకున్నారు. కొబ్బరికాయలు కొట్టారు. ఈ పండుగలో భక్తులు బోనాలను దేవికి సమర్పించారు. కొత్త కుండలలో బియ్యం, పసుపు, ఇతర నైవేద్యాలు వండి వార్చి దేవికి సమర్పించి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. ప్రాచీన కాలంలో తట్టు, పొంగు, ఆటలమ్మ వంటి వ్యాధులు రాకుండా ముత్యాలమ్మ పూజించే వారు. కానీ, కోవిడ్-19 నేపథ్యంలో భవిష్యత్తులో అలాంటి మహమ్మారులు, వేరియంట్ల నుంచి కాపాడాలని కోరుకున్నారు. ఈ ఏడాది ఎలాంటి ప్రకృతి విపత్తులు సంభవించకుండా మంచి వర్షాలు కురవాలని, వ్యవసాయ పంటలు అధిక దిగుబడులు ఇవ్వాలని, భక్తులు అమ్మవారిని మొక్కుకున్నారు. పాడి - పంట వృద్ధిలోకి వచ్చి రైతులకు మంచి ఆదాయాలు రావాలని ఆకాంక్షించారు. చిన్నా పెద్దా అన్న తేడా లేకుండా అన్ని వయస్సుల అతివలు, ప్రత్యేకించి పురుషులు, యువత సైతం అత్యంత సంతోషంగా గడిపారు. వివాహానంతరం అత్తివారింటి వెళ్లిన, వృత్తి, వ్యాపకాలు, దూర ప్రాంతాల్లో ఉండే మహిళా సోదరీమణులు కనీవినీ ఎరుగతి రీతిలో ఒక రోజు ముందే స్వగ్రామాలకు విచ్చేసి తమ సోదరులకు రక్షాబంధన్ కట్టేసి ప్రేమను చాటుకున్నారు. కుటుంబంతో కలిసి సంతోషంగా గడిపి పాత జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు.

# నాలా పరిసర ప్రాంతాలలో పర్యటించిన కార్పోరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: జూలై 10( నిజం చెబుతా) ఈ సందర్భంగా కార్పొరేటర్ గత రెండు రోజులుగా భారీ వర్షాలు పడుతుండడంతో ప్రేమ్ నగర్ నాలా పరిసర ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలని పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడి వర్షాల వల్ల లోతట్టు ప్రాంతంలో ఏమైనా ఇబ్బందులు కలిగిన తనకు తెలియజేయాలని సూచించారు,బేగం అమ్మ గల్లీలో 600 ఎమ్ ఎమ్ పైప్లైన్ నిండిపోవడంతో అధికారులకు తెలియజేసి వెంటనే క్లీన్ చేయాలని తెలియజేశారు. గతంలో చిన్నపాటి వర్షానికి ప్రేమ్ నగర్ నాలా పరిసర ప్రాంతం లోతట్టు ప్రాంతాలలో మోకాళ్లలోతు నీరు నిలిచి పోయేదని ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ వర్షపు నీరు నిలిచిపోకుండా తీసుకున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాల వల్ల భారీ వర్షం పడిన చుక్క నీరు నిలవడం లేదని ఇందుకు ఎమ్మెల్యేకి కార్పొరేటర్ కి స్థానికులు వారి అభినందనలు,ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ సెల్ ప్రెసిడెంట్ పాక నర్సింగ్ గంగపుత్ర,సంతోష్ చారి,స్థానిక బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ను విమర్శించే హక్కు బిజెపి నాయకులకు లేదు

## - రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉ పాధ్యక్షుడు గ్యార నరసింహ..



మాడ్గుల ఆగస్టు 10 (నిజం చెపుతాం):కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిజెపి నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేయడం బిజెపి నాయకులకు తగదని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గ్యార నరసింహ విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రెండు పర్యాయాలు ముగించుకొని మూడవసారి అధికారంలోకి వచ్చినా తెలంగాణ రాష్ట్రానికి నయా పైసంత అభివృద్ధి చేయలేని బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీని,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మీద అని ఆయన ఎద్దేవా చేశారు.బిజెపి నాయకులకు దమ్ముంటే రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా త్వరలో జరగబోయే మున్సిపాలిటీ,ఎంపిటిసి, జెడ్పిటిసి,సర్పంచి ఎన్నికలలో ప్రతి స్థానంలో అభ్యర్థులను నిలిపే స్థాయిలేని నాయకులు ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం వారికి తగదని ఆయన బిజెపి నాయకులను హెచ్చరించారు. ఇప్పటికైనా బిజెపి నాయకుల తీరు మార్చుకొని మన ప్రాంతవాసి ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధికి అడ్డుపడకుండా కల్వకుర్తి ప్రాంతాన్ని పార్టీలకు అతీతంగా నాయకులంతా సహకరించి తెలంగాణ రాష్ట్రంలోనే మన కల్వకుర్తి ప్రాంతాన్ని అభివృద్ధి పతంలో తీసుకువెళ్ళే విధంగా కృషి చేయాలని ఆయన ప్రతిపక్ష పార్టీల నాయకులకు సూచించారు.

# ట్రూ హెల్పింగ్ హాండ్స్ ఉపాధ్యక్షులుగోగికర్ రోహిత్ కు భారత సేవా రత్న పురస్కారం.



శేరిలింగంపల్లి,ఆగష్టు 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ లో రక్తదాన యోధులు కొంతమందికి భారత సేవా రత్న పురస్కారాలు. తాసుబెల్లి ఫౌండేషన్ మూడు దశాబ్దాలుగా వివిధ సేవా కార్యక్రమాలలో భాగంగా దేశవ్యాప్తంగా రక్తదాన సేవలు చేయడం విశేషం, ఈ నేపథ్యంలో సమాజ సేవలు చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ తాసుబెల్లి ఫౌండేషన్ వివిధ పేర్లతో జాతీయ సేవా పురస్కారాలు అందిస్తున్నారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రక్తదాన సేవలు చేస్తున్న కొంతమంది స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులను భారత సేవా రత్న పురస్కారం తో సత్కరించడం జరిగింది, గోగికర్ రోహిత్ చేస్తున్న సేవలకు గాను భారత సేవా రత్న బిరుదు లభించింది, ఈ సందర్భంగా తాసుబెల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శంకర్ నాయుడు మాట్లాడుతూ, తెలంగాణలో ట్రూ హెల్పింగ్ హాండ్స్ ఉపాధ్యక్షులు రోహిత్ చేస్తున్న సేవలు అద్భుతమని కొనియాడారు, ఈ కార్యక్రమం లో తాసుబెల్లి ఫౌండేషన్ ప్రతినిధులు, డా!!సాబింది వెంకటలక్ష్మి, డా!! సింగంపల్లి వెంకటరావు, తాసుబెల్లి ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బుసపాక శివ కుమార్, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చింతకాయల రేఖ, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, గాడ్స్ సన్ హొలీ స్పిరిట్ అకాడమీ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి సమక్షంలో ఘనంగా బికెఆర్ జన్మదిన వేడుకలు

మాడ్గుల ఆగస్టు 10(నిజం చెపుతాం): హౌమనగల్ మాజీ ఏఎంసీ మార్కెట్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానుల మధ్య ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గృహంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బట్టు కిషన్ రెడ్డికి శాలువా కప్పి సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్ రెడ్డికి శాలువాలు కప్పి సన్మానం చేసి కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి, సూదిని శ్రీనివాస్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, సుద్దపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ,కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్ రెడ్డి, నాగిళ్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్ రెడ్డి,గిరిజన నాయకులు బాల్



నాయక్,ఓం ప్రకాష్ రెడ్డి( గొర్రె),ఆసిరెడ్డిపల్లి కొండల్ రెడ్డి,లాలు నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కిషన్ నాయక్, దేవరకొండ శ్రీనివాసులు, ఆర్ఎంపి డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.నా

# రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులందరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలి : కొండా దేవయ్య పటేల్

సోమాజిగూడ, ఆగస్టు 10(నిజం చెప్తాం): రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపుల సభ్యత్వ నమోదుతో తమ బలం, బలగాన్ని చాటుతామని తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర వ్యాప్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు కేంద్ర న్యాయ శాఖ మాజీ మంత్రి, బీసీల నేత పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 40 లక్షలకు పైగా ఉన్న మున్నూరుకాపులను కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా తక్కువ చేసి చూపించిందన్నారు. తప్పుల తడకగా చేసిన కుటుంబ సర్వే వల్ల మున్నూరుకాపులు బీసీ జానాభాలో ఐదో స్థానానికే పరిమితమయ్యారన్నారు. ఫలితంగా విద్య, ఉద్యోగ, రాజకీయంగా తీవ్రంగా నష్టపోయామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులకు అవకాశం కల్పించారని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొక్కుబడిన సీట్లు కేటాయించడంతో పాటు కనీసం మంత్రి పదవీ కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతామని, తద్వారా మున్నూరుకాపుల సమగ్ర సర్వే నిర్వహిస్తామన్నారు. తమ సభ్యత్వ నమోదు కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప పెట్టుకానుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయమంటే ఢిల్లీకి పోయి ధర్నాలు



చేస్తున్నారని, సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో మున్నూరుకాపులు అత్యధికంగా పోటీ చేయాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి మున్నూరుకాపు పాల్గొనాలని, తమ పేరు చివరన పటేల్ అని రాయాలని సూచించారు. మాజీ కేంద్ర మంత్రి, బీసీ నేత, మున్నూరుకాపుల జాతిపిత పుంజాల శివశంకర్ కృషి ఫలితంగానే నాడు బీసీలకు రిజర్వేషన్ల ఫలాలు దక్కాయని, ఆయన స్ఫూర్తితో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోపు బీసీలలోని అన్ని కులాలను, ఎస్సీ, ఎస్టీలను కలుపుకొని రాజ్యాధికారాన్ని సొంతం చేసుకుంటామన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్) గ్రేటర్ అధ్యక్షులు ఆర్వీ మహేందర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. రాజేశ్, సతీశ్, వెంకటేశ్ పటేల్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో శ్రీ గంగాస్ కన్సల్టెన్సీ ప్రారంభం

శేరిలింగంపల్లి,ఆగష్టు 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ):- మియాపూర్ గ్రామంలో శ్రీ గంగాస్ కన్సల్టెన్సీ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. టీఎన్ నగర్‌కు చెందిన శ్రీ గంగాధర్ సోంటెన ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో మియాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.నూతన వ్యాపార ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కస్తమర్ల విశ్వాసంను చూరగొని ఈ శ్రీ గంగాస్ కన్సల్టెన్సీ ఎదిగి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు, సంస్థ శ్రేయస్సు అభివృద్ధికి ప్రతీకగా మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ పుర ప్రముఖులు రాచమల్ల కృష్ణపటేల్,



అకుల లక్ష్మణ్, అశోక్,వినోద్ చౌదరి, వంశి, ప్రవీణ్, తులసి, తదితరులు పాల్గొని కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు.

# బీసీలపై ఏ పార్టీలకు చిత్తశుద్ధి లేదు

**- టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

భద్రాచలం ఆగష్టు 10(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు డిక్లేర్ చేసాం మా తప్పు లేదని ఇక జాతీయస్థాయిలో ఉన్న బిజెపి పార్లమెంట్లో చట్టాన్ని చేయాలని కాంగ్రెస్ పార్టీ వాదిస్తున్నది.ఆచరణ సాధ్యం కానీ అంశాలను మన తప్పు లేకుండా ఎదుటివారి తప్పు లెక్క చూపించడం ఎంతవరకు కరెక్ట్? బీసీలను తమ రాజకీయ పబ్బం కోసం,తమ రాజకీయ స్వార్థం కోసం,తమ అవసరాల కోసం వాడుకుంటున్నారు తప్ప? బీసీలకు న్యాయం చేయాలని ఏ పార్టీ కూడా భావించడం లేదుబీసీలు అంటేనే ఒక రాజకీయ ఓటు బ్యాంకుగా భావించే మీరు.ఢిల్లీలో ధర్నాలు చేస్తే, ఢిల్లీలో రాస్తారోకోలు చేస్తేనో రాదు.42 శాతం రిజర్వేషన్లు మీరే ప్రకటించారు కాబట్టి, మీరే దాని అమలు అయ్యే బాధ్యత తీసుకుంటే బీసీలకు న్యాయం చేసినట్లు అవుతుంది. తమ రాజకీయ స్వార్థం కోసం, బీసీలను చీల్చి ఎవరి అవసరాల కోసం వారు ఉపయోగించుకుంటున్నారు.బీసీలు ఐక్యంగా ముందుకు



కదలాలి. బీసీలు లేకపోతే రాజకీయ మనుగడ లేదని గ్రహించేటట్లుగా చేయాలి. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లుగా పార్లమెంటులో బిల్లు ఆమోదింప చేయవలసిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉన్నదని, ఆ విధంగా కృషి చేయాలని టిఆర్ఎస్ (డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# గూడూరు గ్రామంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 10(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రతి ఏటా ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించే ఆనవాయితీనీ మన సాంప్రదాయాలను భావితరాలకు అందించే విధంగా గూడూరు గ్రామంలో అంగరంగ వైభవంగా గూడూరు పరుశురాం శివసతుల బృందంతో ఆటపాటలు, డప్పులతో ఘనంగా బోనాలను అమ్మవారికి సమర్పించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి బింగి శ్రీనివాస్ శివసత్తు గూడూరు పరుశురాం (వెంకటేష్) గ్రామ పెద్దలు అశోక్ జైపాల్ రెడ్డి తొర్రి కిషన్ రావు జాన సత్యనారాయణ దశరథ భాను ప్రసాద్ సత్యం గౌడ్ గోలనుకొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ తల్లి దయతో గ్రామంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి


**- గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతిలో భాగం**

కోదాడ, ఆగస్టు 10 ( నిజం చెపుతాం న్యూస్ )అన్నెం అంజిరెడ్డి, పెదకాపు కొప్పుల శంబిరెడ్డి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ ఎడ్ల బండి ప్రభల ఊరేగింపు ఘనంగా జరిగించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ దేవతలను ఆరాధించడం వలన గ్రామంలో ప్రజలు, పాడి పంటలుతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని రామలక్ష్మి పురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి, పెద్దకాపు కొప్పుల శంబిరెడ్డి లు అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మిపురం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టేలా ప్రభలను ముస్తాబు చేసి గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని భారీ ఊరేగింపుతో గ్రామంలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, పాడి పంటలపై గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలన్నారు. ప్రజలు సంస్కృతి సాంప్రదాయాలను



భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. గ్రామ ప్రజలకు ముత్యాలమ్మ తల్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభలు ముస్తాబుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభలు భారీ ప్రదర్శనతో పట్టణంలో గత సంస్కృతి సంప్రదాయాలు కనిపించాయి. ప్రజలంతా ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకాపు అన్నెం వెంకటరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అన్నెం వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మం, అన్నెం సత్యనారాయణ రెడ్డి, అన్నెం శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుందుభి నది గల గల -డిండి జలాశయం జలకళ- పర్యాటకుల రద్దీతో కళ కళ







డిండిఆగష్టు 10 నిజంచెపుతాం: డిండి జలాశయానికి దుందుభి నది వరద ప్రవాహం రోజురోజుకి పెరుగుతుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కువగా వర్షాలు కురువడంతో దుందుభి నది పరవళ్ళు తొక్కుతుంది.ఆదివారం మధ్యాహ్నాం వరకు ప్రాజెక్టు లో నీటి మట్టం 22 అడుగుల 8 అంగుళాల కు చేరిందని జలాశయంలోకి 710 క్యూసెక్కుల ఇన్ఫ్లో వచ్చి చేరుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ పరమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రాజెక్టు నీటి మట్టం 36 అడుగులు కాగా వరద ప్రవాహంఇలాగే కొనసాగితే ప్రాజెక్టు అలుగు పారె అవకాశం ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఆదివారము సెలవు దినము కాబట్టి శ్రీశైలము వెళ్లే పర్యాటకులు డిండి ప్రాజెక్టు వరద ప్రవాహం నీటిని విక్షేసించి సంతోషము వ్యక్తము చేస్తున్నారు.

# కేసీఆర్ కిట్ల పంపిణీ చేయడం అభినందనీయమ%శీ% వెంకట్రావుపల్లి గ్రామంలో కేసీ ఆర్ కిట్ ల పంఫణి

ఇల్లంతకుంట ఆగస్టు 10(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు కేటీ అర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో బాగంగ కేసీ ఆర్ కిట్ లను తల్లీ బిడ్డలకు అందజేయడం జరిగింది.తెలంగాణ భవన్ లో కేసీఆర్ కిట్ల పంపిణీ చేయడం అభినందనీయమ కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే రేవంత్ సర్కార్ కిట్లను ఇవ్వడం లేదని కేసీఆర్ కిట్ లతో మాతాశిశు మరణాలు తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయి అని కేసీఆర్ కి మంచి పేరు వస్తుందన్న ఉక్రోశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వడంలేదు,ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి చెరుకుపల్లి రాజి రెడ్డి మాజీ ఏ ఎం సి మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ ఎంర్ర చందన్ తోటపెల్లి తిరుపతి ఐరెడ్డీ రవీందర్ రెడ్డి వీర రెడ్డి దుద్దెడ బాల గౌడ్



జెట్టి వేంకటేశం సొల్లు.కనకయ్య జెట్టి చంద్రయ్య, జెట్టి నవీన్ నర్సింగోజు శ్రవణ్ యాగండ్ల ప్రశాంత్,పండుగ రాజు,గోకులకొండ శివ ప్రసాద్, రామగిరి మధు తదితరులు పాల్గొన్నరు

# బీజేపీ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ మృతి చెందడం పార్టీకి తీరని లోటు...

**- మహబూబాబాద్ మాజీ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 10(నిజం న్యూస్)బుధవారం రోజున భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ గారు అనారోగ్య కారణం వల్ల మృతి చెందిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి. వారి కుటుంబ సభ్యులకు 5,000 వేల ఆర్థిక సహాయం చేసి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేసిన లి ప్రొఫెసర్ సీతారాం నాయక్ ఈ కార్యక్రమం.డా ఎఎ ఉదయ్ సింగ్, తాజా మాజీ కౌన్సిలర్ బోడ గోలియా నాయక్ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ సీనియర్



నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఠాగూర్ విజయ్ సింగ్, ప్రత్యక్ష సింగ్ తదితరులు పాల్గొన్నారు..

# రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో రెవెన్యూ మేళా

రామగుండం ఆగస్టు 10 (నిజం న్యూస్) వంద రోజుల కార్యాచరణ లో భాగంగా..ఆదివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యలయం లో.. రెవెన్యూ మేళా నిర్వహించారు.ఇంటి పన్ను పునఃసమీక్షించి తగ్గించాలని,యజమాని పేరు సవరణ చేయాలని పలువురు ధరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు,మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీల రిజర్వేషన్లకు ఆరాధ్యుడు శివశంకర్..

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**

జడ్చర్ల ఆగస్టు10, (నిజం చెపుతాం)బీసీల రిజర్వేషన్ల ఆరాధ్యుడు, ఈరోజు దేశవ్యాప్తంగా బీసీలు రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్నారంటే దానికి ప్రధాన కారకుడు భారత సామాజిక న్యాయ శిఖరం, బీసీల ముద్దుబిడ్డ పి.శివ శంకర్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సాగర్ అన్నారు.బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో శివశంకర్ చిత్రపటానికి వివిధ కుల సంఘ పెద్దలు, బీసీ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి శ్రీనివాస్ సాగర్ ఘనంగా నివాళులు అర్పించారు..మండల కమిషన్ రిపోర్టును సుప్రీంకోర్టులో వీగిపోకుండా అమలు అయ్యేవిధంగా కృషిచేసిన గొప్ప న్యాయనిపుణుడు శివశంకర్ అని, పార్టీ పిరాయింపుల చట్టం ఈరోజు అమలు అవుతుందంటే అది శివశంకర్ పుణ్యమే అని శ్రీనివాస్ సాగర్ కొనియాడారు..చిన్నతనంలో చాలా కష్టాలు పడి ఉన్నత చదువులు చదువుకొని దేశానికే న్యాయశాఖ మంత్రిగా ఎదిగిన శివశంకర్ బీసీలకు ఆదర్శప్రాయుడన్నారు.ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా బాధ్యత స్వీకరించేందుకు అవకాశం వచ్చిన వద్దనుకున్న గొప్ప వ్యక్తి అని, మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించినప్పుడు చట్టపరంగా ఆమెకు అండగా ఉండి కేసుల నుంచి



విముక్తి చేయించినటువంటి గొప్ప న్యాయ కోవిదుడు శివ శంకర్ అని శ్రీనివాస్ సాగర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కె.శివన్న,బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్, పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, బీసీ విద్యార్థి సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్, మహబూబ్ నగర్ వనజీవి రామానంద్, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘ అధ్యక్షుడు తాయప్ప, నాయకులు వేణు గౌడ్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు..

# పసర గ్రామంలో వెలగని సెంట్రల్ లైటింగ్ - ప్రజా ప్రభుత్వం ఎక్కడ

**- మంత్రి సీతక్క ఇలాకలో చిమ్మచీకట్లో ప్రజల ప్రయాణం.**
**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న**



ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన రైతన్నల పార్టీ అంటేనే కాంగ్రెస్ పార్టీని చెప్పే నేతలు కనీసం గ్రామాలలో విద్యుత్ వెలుగులుఇవ్వలేకపోతున్నారు.పస్రా గ్రామంలో సెంటర్ లైటింగ్ గత 20 రోజుల నుండి ఆగిపోవడంతో రాత్రివేళ గ్రామం లో పాదచార్యులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తెలిపారు. ఆదివారంమీడియాతో జంపన్న మాట్లాడుతూ మంత్రి సీతక్క నిత్యం ఇదే ర వా దా రి లో ప్ర య ాణి న్ తు న్న వ్ ప టి కీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. కనీసం ప్రజల ప్రాణాలు, భద్రత పణంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇది క్షమించరాని నిర్లక్ష్యం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై చీకటి కారణంగా ప్రమాదాలు, దొంగతనాల భయం పెరిగిందని జంపన్న తెలిపారు. "వెంటనే సెంటర్ లైటింగ్ పునరుద్ధరించాలి. లేకపోతే ప్రజలతో కలిసి రోడ్డెక్కుతాం%ా% ఉద్యమం తప్పదు" అని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు కళ్ళు మూసుకునే అధికారులను సైతం ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.

# విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలి





**- చెట్లను, అడవులను రక్షించాలి.మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలని, విద్యార్థులకు విద్య అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపవచ్చని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం తాడ్వాయి మండలం మండల తోగు లో నూతనంగా నిర్మించిన పాఠశాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గుత్తికోయ గూడాలలో చిన్నారులకు విద్య అందించాలని ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఆలోచిస్తుందని,ఈ ప్రాంతం అభయ అరణ్యం లో ఉండడం ద్వారా అనుమతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఈ తరుణంలోనే ఈ ప్రాంతంలోని పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో పీపుల్ హెల్పింగ్ సెంటర్ ఎన్ జి ఓ సంతోష్ 2020 కరోనా నుంచి ఈ ప్రాంతంలో మాతో కలిసి తమ సేవలను అందిస్తున్నాడని,చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం గతం సంవత్సరం లో తక్కలపాడు లో స్కూల్ నిర్మించారని, ఈ రోజు ఇక్కడ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, సహకరించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు.విద్య అందరి ప్రాథమిక హక్కు అని, గిరిజన ప్రాంతాలలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పిస్తూ, విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవిందర్, చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. తరుణ్ రెడ్డి, మండల అధికారులు, ఎన్ జి ఓ సంతోష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్య అంటే వెంటనే స్పందించే మంచి మనిషి బాపట్ల ఎమ్మెల్యే .....మద్దిబోయిన సోమరాజు

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం కొండు బోట్ల వారి పాలెం నుండి పిన్నిబోయినవారిపాలెం కాలువ నిన్న ఉదయం తెల్లవారుజామున గండిపడగా రైతుల ద్వారా విషయం తెలుసుకున్న నీటి సంఘం ప్రెసిడెంట్ మద్దిబోయిన సోమరాజు ( పిన్ని బోయిన వారి పాలెం ) వెంటనే వెళ్లి పరిశీలించి బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు గారికి విషయం తెలియపరచి ఆయన సూచనలతో సంబంధిత అధికారులు కలుపుకొని వెంటనే గండి పూడ్చడం జరిగింది. సకాలంలో స్పందించి ఎలాంటి పంట నష్టం కలగకుండా సంబంధిత రైతులతో కలిసి గండి పూడ్చటం పట్ల మరియు గతంలో కొన్ని సంవత్సరాల నుండి పంట కాలువలు అధ్వాన స్థితిలో ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత పంట కాలవలు జంగిల్ క్లియరెన్స్, కాలవలు పటిష్టత చేయడం పట్ల రైతులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు, నీటి సంఘం ప్రెసిడెంట్ మద్దిబోయిన సోమరాజుకి, కూటమి ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మద్దిబోయిన సోమరాజు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో పంట కాలువలను అసలు పట్టించుకోలేదని రైతులకు నీరే విడుదల చేయలేదని రైతులు నీరు లేక పంట పొలాలు బీడు బారిన పరిస్థితులు చూసామని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సకాలంలో నీటి విడుదల చేయడం



జరిగిందని, రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరిగిందని, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు డబ్బులు జమ చేయడం జరిగిందని, ఎవరి హయాంలో కాలువలు బాగుపరిచారు రైతులు అందరూ కి తెలుసు అని,కొంతమంది వైసీపీ నాయకులు పూర్తి సమాచారం తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు మానుకోవాలని,సమస్య తెలియపరచగానే స్పందించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారికి,సంబంధిత అధికారులకు కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన నీటి సంఘం ప్రెసిడెంట్ మద్దిబోయిన సోమరాజు.

# మద్యం మత్తులో వ్యక్తి దారుణ హత్య



ములుగు ప్రతినిధి ఆగస్టు 10 (నిజం చెపుతాం) మద్యం మత్తులో ఓ వ్యక్తి దాడి చేయడంతో ఏటూరు గ్రామానికి చెందిన మడే రాజు(36) మృతి చెందాడు. ఈసంఘటన ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామంలో శనవారం రాత్రి జరిగింది. కన్నాయిగూడెం మండలంలో సర్వాయి గ్రామానికి చెందిన నల్లబోయిన బేబిని రాజు కొద్ది సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. సర్వాయి గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శనివారం రాత్రి సమయంలో మడే రాజు, కొరం రంజిత్ ఇరువురు మద్యం మత్తులో గొడవ పడ్డారు. వాగ్వాదం ఘర్షణకు దారి తీయడంతో.. కొరం రంజిత్ అనే వ్యక్తి మడే రాజును కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రాజును ఏటూరునాగారం వైద్య శాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. మృతుడికి కూతూరు రాధిక, కూమారుడు రజినీ కాంత్ ఉన్నారు. కాగా ఈ ఘటన పై పోలిసులు కేసు నమోదు చేసి మడే రాజు మృత దేహన్ని ఏటూరునాగారం ప్రభుత్వ సామాజిక అసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

గూడూరు ప్రతినిధి ఆగస్టు 10 నిజం చెబుతాం మండలంలోని గూడూరు, దామరవంచ, బ్రాహ్మణపల్లి, మట్టివాడ లో ఆదివారం నాడు గ్రామ ప్రజలంతా ముత్యాలమ్మకు బోనాలు సమర్పించారు.మొక్కులు చెల్లించుకొని యాటపోతుల కోళ్లను బలిచ్చారు. గ్రామ పెద్దలు యువకులు చిన్నారులు మహిళలు అమ్మవారికి బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి డీజే,డప్పు చప్పుల మధ్య కేరింతలతో అమ్మవారి నామస్మరణతో మండల కేంద్రంలో ఒకసారిగా పండుగ సందడి వాతావరణం నెలకొంది. గ్రామ పంచాయితీ కార్యదర్శి అశోక్ గూడూరు చంద్రుగూడెం లలో అమ్మవార్ల దేవాలయాలకు లైటింగ్స్ తో పాటు డీజే పాటలు, పెట్టించారు. మండల, జిల్లా ప్రజా ప్రతినిధి పాల్గొన్నారు.





# కాంగ్రెస్లో చేరిన వల్లూరు బీఆర్ఎస్ నాయకులు

జడ్చర్ల ఆగస్ట్10, (నిజం చెపుతాం) జడ్చర్ల మండలం వల్లూరుకి చెందిన బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యుడు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. గొడుగు చెన్నయ్య, రాందాస్, శ్రీకాంత్, కనకయ్య, భాస్కర్, ఎం.సైదులు సహా పలువురు నాయకులకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయాలని ఆయన వారికి సూచించారు.



# 24 గంటల్లోనే దొంగతనం కేసును ఛేదించి,నిందితుడిని అరెస్ట్ చేసి,సొత్తును స్వాధీనం చేసుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు

రామగుండం ఆగస్టు 10, (నిజం న్యూస్) సీసీ కెమెరాల ప్రాముఖ్యతను చాటిచెప్పిన ఘటన, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ పిలుపు.వివరాల్లోకి వెళితే..రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరిగిన ఒక దొంగతనం కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని,దొంగిలించబడిన పూర్తి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తేది:08.08.2025న, రామకృష్ణాపూర్‌లోని పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య,తన నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి, వరలక్ష్మి వ్రతం జరుపుకున్నారు.అదే రోజు రాత్రి 11:00 గంటల సమయంలో నిద్రకు ఉపక్రమించగా, మరుసటి రోజు ఉదయం (09.08.2025)03:00 గంటలకు లేచి చూసేసరికి,బ్యాగులో ఉంచిన సుమారు..13 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు.దీంతో వెంటనే బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారుఈ కేసు యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్.,(డీఐజీ) ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్,ఐపీఎస్., ఉత్తర్వుల ప్రకారం, మరియు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో..దర్యాప్తును ముమ్మరం చేశారు.మందమర్రి సీ.ఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్,మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, మరియు సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్,శ్రీమతి లలిత తమ సిబ్బందితో కలిసి, నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా,దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా,ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు.తేది: 10.08.2025న, అమ్మాగార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా,అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా,బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకున్నాయి.అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా,దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి.విచారణలో..నిందితుడు తేది:09.08.2025న, పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు.



దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపాడు.నేరస్తుడి వివరాలు: ▸పేరు: జాడి సురేష్ ▸తండ్రి పేరు:బావుజీ ▸వయస్సు:28 సంవత్సరాలు ▸కులం:నేతకాని ▸నివాసం:రాజీవ్ నగర్,మంచిర్యాల. పూర్వ నేర చరిత్ర: నిందితుడిపై గతంలో (05) కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు.పోలీసులు నిందితుడి వద్ద నుండి పూర్తి సొత్తు అయిన 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని,అతడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.ప్రతి ఇంటికి సీసీ కెమెరా తప్పనిసరి,బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్.ఈ సందర్భంగా ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ...ఈ కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ అత్యంత కీలక పాత్ర పోషించింది.నేరాల నియంత్రణలో,నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయి.ప్రజలు తమ నివాస గృహాలు,వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.ఇది మీ భద్రతకే కాక,సమాజ భద్రతకు కూడా దోహదపడుతుంది.సీసీ కెమెరాలు దొంగలకు నిరోధకంగా పనిచేస్తాయి మరియు నేరం జరిగినప్పుడు అమూల్యమైన సాక్ష్యంగా ఉపయోగపడతాయి. ప్రజలందరూ పోలీసులకు సహకరించి,తమ పరిసరాలను సురక్షితంగా మార్చుకోవాలి అని, ఆయన ప్రజలను కోరారు.కేసును 24 గంటల్లో ఛేదించి,అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్,మందమర్రి ఎస్ఐ రాజశేఖర్,సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్,లలిత, హెడ్ కానిస్టేబుళు ▸ హేమసుందర్,సత్తయ్య, సిబ్బంది జంగు, రాము,రాజేశ్వర్ రావు,వెంకటేష్, రాకేష్,మహేష్,సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్,శ్రీనివాస్‌లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించి,రివార్డులు అందజేశారు.


# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్షబంధన్ వేడుకలు

**- రాఖీ కట్టి స్వీట్ తినిపించిన మాజీ జడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 10 (నిజం చెపుతాం)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్షబంధన్ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ రాఖీ కట్టి స్వీట్లు తినిపించి సంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు... ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ళ బంధానికి ప్రతీక మాత్రమే కాదు,సమాజంలో పరస్పర రక్షణ, ఐక్యత, నమ్మకం అనే విలువలకు బలమైన సందేశం ఇస్తుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,జర్నలిస్టులు తదితరులు ఉన్నారు...



# పోలిశెట్టి వారి వివాహా వేడుకలలో పాల్గొన్న రావుల



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 10 (నిజం చెపుతాం) వనపర్తి పట్టణ సీనియర్ పాత్రికేయులు పోలిశెట్టి బాలకృష్ణ శ్రీమతి పోలిశెట్టి కల్పన గార్ల కుమార్తె చి:సౌ: ప్రణీత వివాహం చి: సాగర్ తో నేడు ఆనంద్ బాగ్ ఎక్స్ రోడ్, మల్కాజ్ గిరి, హైదరాబాద్ లో బృందావన్ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది,ఇట్టి వివాహానికి మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,హాజరైన నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వివాహాని వచ్చిన పాత్రికేయ మిత్రులను రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు.

# మృతురాలి కుటుంబానికి కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆర్ధిక సాయం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 10 (నిజం చెపుతాం) గోపాల్ పేట్ మండల కేంద్రంలోని వట్టేపల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది .ఈ విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ తక్షణమే స్పందించి మృతురాలి కుమారుడి కి (శంకర్) రు.5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గొల్ల పుల్లయ్య యాదవ్ రామకృష్ణ,రాజు,వెంకటేషకురుమయ్య,భాస్కర్,యాదయ్య, యాపచెట్టు ఓంకార్,ఏంగరిగల్ల కురుమయ్య, ప్రసాద్, నలవోతుల రాము , తదితరులు పాల్గొన్నారు.

# మెళ్ళూరు సొసైటీ చైర్మన్‌గా కృష్ణ బాబు



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు) చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో.. ఆగష్టు 10...నిజం చెపుతాం న్యూస్...బిక్కవోలు మండలం మెళ్లూరు,ఆరికరేవుల సొసైటీ చైర్మన్ గా చవ్వాకుల కృష్ణబాబు నియామకం ఖరారైనట్లు కూటమి నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణబాబుకి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు,జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త రావాడ నాగు,జనసేన మండల ప్రెసిడెంట్ ఇందల వీరబాబు, గ్రామ జనసేన అధ్యక్షులు కొక్కిరిమెట్ల నరసింహరాజు, అర్జున్,తో పాటు జనసేన నాయకులు ముమ్మిడి వీర్రాఘవులు, దూళ్ల నాగబాబు, కొమ్మన బూరయ్య కాపు తదితరులు అభినందనలు తెలిపారు.కృష్ణబాబు ఆధ్వర్యంలో సొసైటీ మరింత అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేసారు.

# జపాన్‌లో లాగే నాకూ రిటైర్మెంట్ ఉండదు

తన రాజకీయ భవిష్యత్తుపై కొనసాగుతున్న ఊహాగానాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ఒక్క ప్రకటనతో తెరదించారు. రాజకీయాల నుంచి తాను తప్పుకోవడం లేదని, చివరి వరకు క్రియాశీల రాజకీయాల్లోనే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. "జపాన్‌లో ప్రజలకు ఏ విధంగా అయితే రిటైర్మెంట్ ఉండదో, నాకు కూడా రాజకీయాల్లో రిటైర్మెంట్ లేదు" అంటూ ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.తనకు ఇప్పుడు 73 ఏళ్లని, ఇంక రాజకీయమే వద్దనుకుంటున్నానని మల్లారెడ్డి నిన్న వ్యాఖ్యానించాడం చర్చనీయాంశంగా మారింది. మున్ముందు పూర్తిస్థాయిలో తన విద్యా సంస్థల విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తానని అన్నారు. అయితే ఇవాళ ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఎప్పుడూ చెప్పలేదని ఆయన తెలిపారు. "నేను నా విద్యాసంస్థలను దేశవ్యాప్తంగా విస్తరిస్తానని చెప్పాను. అంతేకానీ, రాజకీయాలను వదిలేస్తానని అనలేదు. నా మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు" అని ఆయన వివరించారు. తన వ్యాపార ప్రణాళికలను రాజకీయాలకు ముడిపెట్టవద్దని ఆయన సూచించారు.అదే సమయంలో, పార్టీ మార్పుపై వస్తున్న వదంతులను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. తాను బీజేపీ లేదా టీడీపీలోకి వెళ్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తేల్చిచెప్పారు. "నేను బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు. ఇదే పార్టీలో కొనసాగుతాను" అని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రకటనతో తన రాజకీయ ప్రస్థానంపై నెలకొన్న అన్ని అనుమానాలకు మల్లారెడ్డి ముగింపు పలికినట్లయింది.

# 630 కోట్లతో వంగవీడు లో జవహర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన కార్యక్రమం చేసిన మంత్రులు







**- ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన ప్రాజెక్టు ని అడ్డుకుంటాం**
**- తెలంగాణ ప్రజలకు అన్యాయం జరగనీయం**
**- ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ ఎత్తిపోతలను ఆపండి**
**- డ్యూపుటి సిఎం భట్టి విక్రమార్క మల్లు**

మధిర. ఆగస్టు 10,నిజం చెపుతాం బీమంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వాకిటి శ్రీహరి తో కలిసి మధిర మండలం వంగవీటిలో 600 కోట్లతో నిర్మించబోతున్న జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలవ ద్వారా రోజుకు ఒక టీఎంసీ విడుదల చేస్తేనే ఇన్ని లక్షల ఎకరాలు సాగు అవుతుంది, పోతిరెడ్డిపాడు ద్వారా రోజుకు 11 టీఎంసీలు తరలించకపోతే ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల రైతంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా రోజుకు 11 టిఎంసిలు తరలించడంతో శ్రీశైలం ప్రాజెక్టు కేవలం 25 రోజుల్లో ఖాళీ అవుతుందన్నారు. బనకచర్ల అడ్డుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఒకవైపు కేంద్రంతో మరోవైపు న్యాయస్థానాల్లో పోరాటం చేస్తున్నందుకు రాష్ట్ర ప్రజల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. సీఎం, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిటారుగా నిలబడడంతోనే బనకచర్ల, శ్రీశైలం లిఫ్ట్ ఆగిపోయాయి అన్నారు. ఎడమ కాలువ రైతుల పక్షాన వారిద్దరికీ ధన్యవాదాలు అని డిప్యూటీ సీఎం తెలిపారు. నీటి పోరాటంలో సీఎం రేవంత్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి నిలబడి కలబడతాం అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీరురోజుకు 11 టిఎంసిలు తరలిస్తే నల్లగొండ ఖమ్మం జిల్లాల రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు 25 రోజుల్లో ఖాళీ అవుతుంది ,గిరిజనులపై ఏమాత్రం ప్రేమ ఉన్న పోలవరం ఎత్తు తగ్గించండి, ముంపు నుంచి రెండు లక్షల ఎకరాలను కాపాడండి బనకచర్లను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోముఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకు 9 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు నా సెల్యూట్అన్నారు శ్రీశైలం ఎగువ భాగాన రోజుకు 11 టిఎంసిలు తరలిస్తున్న పోతిరెడ్డిపాడు ఎత్తిపోతలను వెంటనే నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబును కోరుతున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.భద్రాచలం డివిజన్లోని గిరిజనులు నివసించే ఏడు మండలాలను పక్కకు పెట్టాలని నాడు సోనియాగాంధీకి విజ్ఞప్తి చేయగా చట్టంలోంచి ఆ ఏడు మండలాలను మినహాయించారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆ తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ కలిసి దొంగ చాటుగా ఆర్డినెన్స్ తెచ్చాయి అన్నారు. ఆర్డినెన్స్ ఇవ్వడం ద్వారా గిరిజనులకు సంబంధించిన రెండు లక్షల ఎకరాలు పోలవరానికి ధారాధత్తం చేశారని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గిరిజనులపై ఏమాత్రం ప్రేమ ఉన్న ఏపీ సీఎం పోలవరం ఎత్తు తగ్గించి రెండు లక్షల ఎకరాలను కాపాడాలి అని డిప్యూటీ డిమాండ్ చేశారు. గోదావరి ఎగువగ భాగాన మా ప్రాజెక్టులు పూర్తి అయిన తర్వాత, నికర జలాలు, వరద జలాల వాటా తేలిన తర్వాతే బనకచర్ల ప్రస్తావన తీసుకురావాలని డిప్యూటీ సీఎం అన్నారు. 2018 ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో మధిర నుంచి తాను, భద్రాచలం నుంచి పొదెం వీరయ్య ఇద్దరమే గెలిచామని ఆ సమయంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారే ఒక ఎమ్మెల్యేగా భావించి కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారు, మొన్నటి సాధారణ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలకు గాను 9 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలకు నా సెల్యూట్ అని డిప్యూటీ సీఎం అన్నారు.జవహర్ జాలిముడి ఎత్తిపోతల పథకం కోసం పది సంవత్సరాలపాటు ప్రతి సందర్భంలో అసెంబ్లీలో ప్రస్తావించిన ఈ ప్రాంత ప్రజల గుండె చప్పుడును టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు అన్నారు. మధిర నియోజకవర్గంలో అయకట్టు చివరి ప్రాంత రైతుల బాధలు భావోద్రేకంతో కూడినవని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర నియోజకవర్గంలోని 30 గ్రామాలకు సాగునీరు రావాలంటే మూడవ జోన్ లోని ఆంధ్ర ప్రాంతానికి వెళ్లి తిరిగి రావాల్సిన పరిస్థితి ఉండేది అన్నారు. ఆంధ్ర ప్రాంతానికి వెళ్లిన సాగునీరు తిరిగి మధుర నియోజకవర్గానికి రావాలంటే సాధ్యమయ్యే పరిస్థితి ఉండేది కాదు అన్నారు. సాగర్ మూడో జోన్ లోని మధిర నియోజకవర్గం గ్రామాలను సాగర్ రెండవ పరిధిలోకి తీసుకువచ్చేందుకు సీఎం గా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు తాను ప్రయత్నించానని డిప్యూటీ సీఎం వివరించారు. సర్వే, నిధుల మంజూరు అన్ని పనులు చివరి దశకు చేరిన ఆనాడు తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ఆ పని అపరిస్కృతంగానే ఉండిపోయింది అన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ 10 సంవత్సరాలు ఈ సమస్యను ఎన్నిసార్లు లేవనెత్తిన పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుదీర్ఘకాలం పిసిసి అధ్యక్షుడిగా పని చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సాగర్ ఎడమ కాలువ పరిధిలో జరుగుతున్న అన్యాయంపై ఆనాడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ విషయాలన్నీ గమనంలో పెట్టుకున్న ఉత్తంకుమార్ రెడ్డి మధిర నియోజకవర్గం లోని గ్రామాలను రెండవ జోన్ లోకి మార్చడం, ఈ ప్రాంత ప్రజల సాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు 600 కోట్లతో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే జవహర్ ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వడం పట్ల డిప్యూటీ సీఎం అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. మధిర నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉండగా ప్రతి రెండు మండలాల మధ్యన ఒక ఏరు పారుతుండడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆ నీటి వనరులను వినియోగించుకొని కట్టలేరు, జాలిమూడి ప్రాజెక్టులు నిర్మించుకున్నాం, ఈరోజు జవహర్ ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించుకున్నామని తెలిపారు. మహానుభావుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించక ముందు ఖమ్మం జిల్లాలో జొన్నలు, కందులు, బుడం దోసకాయ పండించేవారు, ఇప్పుడు ఎడమ కాలువకు సాగర్ నీళ్లు రాకపోతే ఖమ్మం జిల్లాలోని పాలేరు నుంచి సత్తుపల్లి వరకు రైతులు తిరిగి జొన్నలు, కందులు పండించాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమలో జిల్లా అనుదీప్ దురిశెట్టి ,యాస్పీ సునీల్ దత్తు,వివిద శాఖాల అధికారులు,వివిద హెూదాలో ఉన్న నాయకులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అవినీతిలో... అన్నదమ్ములు..

**- ప్రజల్ని మోసం చేయడంలో దొందు.. దొందే..**
**- జడ్చర్లలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లపై ఎంపీ డీకే. అరుణ సెటైర్లు**

జడ్చర్ల ఆగస్టు 10, (నిజం చెపుతాం)అవినీతి మరకలేని నిఖార్సైన పార్టీ బీజేపీ నే అని కితాబుమహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని ప్రేమ్ రంగాగార్డెన్స్ లో అదివారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ .అరుణ, స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రారెడ్డిఘన సన్మానజడ్చర్ల నియోజకవర్గం పెద్దాయపల్లిలో నవోదయ ఏర్పాటుకు, జడ్చర్ల బైపాస్ కోసం కృషి చేసిన ఎంపీ అరుణమ్మ ఈ సందర్భంగా ఎంపీ అరుణమ్మ ను ఘనంగా సన్మానించిన జడ్చర్ల నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలుకామెంట్స్ఇచ్చిన ఎ మాటను నిలబెట్టుకోలేని పార్టీ కాంగ్రెస్ పార్టీగత పదేళ్లు బి ఆర్ ఎస్ మోసం చేస్తే.. ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో కాంగ్రెస్ అదే బాటలో పోతోందిఅధికారంలోకి వచ్చింది మొదలు ఎ ఒక్క హామీ కాంగ్రెస్ నెరవేర్చలేక పోయింది- అధికార. లోకి వచ్చింది మొదలు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రజల్ని మోసం చేస్తూనే ఉన్నది మీకు దమ్ముంటే.. చిత్తశుద్ధి ఉంటే 42 % బిసి లకే మొత్తం రిస్వేషన్లు అమలు చేయండిఅది చేతగాక ఒక డమ్మీ తీర్మానం పంపి నింద బిజెపి పైన వేస్తామంటే ఊరుకోముకాంగ్రెస్ పార్టీ కి దమ్ముంటే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలిఎన్నికలు వచ్చిన ప్రతి సారి ఇలా ఏదోటి ఎత్తుకొని అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడం మీకు అలవాటేఅనుభవం లేని రేవంత్ పాలనలో రాష్ట్రం అన్ని రకాలుగా నష్టపోయిందిమేము చేసేదే.. చెప్తాంఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ, అన్ని వర్గాల గురించి ఆలోచించే పార్టీ బీజేపీ- అన్ని వర్గాల అభ్యున్నతికి మోదీ ప్రభుత్వం కృషి స్తోందిమాపాలనచూసిఆకర్షతులవుతున్నారు అందుకే పది కాలాలపాటు రాజకీయాల్లో ఉండాలి అనుకునే వారు, బీజేపీ లోకి వస్తున్నారు- ఈ దేశంలో ప్రజల విశ్వాసాన్ని చురగొన్న పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపీ నే అభివృద్ధి అంతా.. కేంద్రం నిధులతోనేరాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పైసలతోనేగ్రామాల్లో రోడ్డులు వేయిస్తున్నాం, రేషన్ బియ్యం ఇస్తున్నాం, వీడి లైట్స్ మొదలు కిసాన్ సమ్మాన్ నిధులు, ఎరువులపై ఏడాదికి ఎకరానికి 22వేల సన్సిడీ ఇస్తున్న ఘనత మా ప్రభుత్వానిదే- మోదీ, బీజేపీ పాలన చూసే ఇతర పార్టీ లా వారు బీజేపీ లోకి వస్తున్నారు తెలంగాణాలో ప్రత్యాన్మయం బీజేపీ నే అని ప్రజలు, రాజకీయ నాయకులు విశ్వశిస్తున్నారఅలానే ఇవాళ గువ్వల బాలరాజ్ పార్టీ లో చేరారుగడప గడపకు వెళ్ళండి స్థానికంగా ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామనే భరోసా కార్యకర్తలు కల్పించాలి అలాంటి వారినే ప్రజలు ఎన్నుకుంటారు లోకల్ బాడీ లో ప్రజలు పార్టీ లు చూడరు.. మి మి పనితీరునే చూస్తారుమిమి గ్రామాల్లో స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోండిప్రతి గడప, గడపకు వెళ్ళండి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పనుకున్న వివరించండి స్థానిక సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలి ఒక ఎకరాకి ఏడాదిలో 22 వేల సబ్సిడీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తోంది టంచన్ గా రైతుల ఖాతాల్లో కిసాన్




సమ్మాన్ నిధులు వేస్తున్నాం ధాన్యం కొనుగోలుకు అయ్యే ప్రతి రూపాయిని కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందిమహిళకు ముద్ర, కులవృతులకు విశ్వకర్మ లోన్స్ ఇస్తున్నాం- ఇవ్వన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాసినబాధ్యత ప్రతి నాయకుడుకార్యకర్తపైనే ఉన్నదిఇంటికి బీజేపీ కార్యక్రమాన్ని ముమ్మరం చేయండినోటిఫికేషన్ కోసం ఎవ్వరు ఏపురు చూడొద్దు కష్టపడి పని చేస్తే పార్టీ తప్పక గుర్తిస్తుందిప్రతి బి ఆర్ ఎస్ కార్యకర్తను కలవండి, కాంగ్రెస్ అసంతృప్తి లను కలవండిపార్టీ కేడర్ కి ఎంపీ .అరుణ దిశానిర్దేశం తెలియజేశారు

## మొట్టమొదటిగా కాకినాడలో "అంజు కంటి హాస్పిటల్"లో ఆధునిక లేసిక్ మెషీన్ ప్రారంభం...





### - గర్వించదగ్గ విషయం ఎమ్మెల్యే పంతం నానాజీ..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 10 :- కాకినాడ గైగోలుపాడులో గల అంజు కంటి హాస్పిటల్లో నూతనంగా డాక్టర్ తేజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఆధునిక లేసిక్ మెషీన్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ,రాజ్యసభ సభ్యులు సాన సతీష్ .. ఈ సందర్భంగాకాకినాడ రూరల్ శాసనసభ్యులు శ్రీ పంతం నానాజీ మాట్లాడుతూ డాఎం తేజ కంటి చూపు కొరకు అవగాహనా సదస్సులు, ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తూ పేదవారికి మందులు అందిస్తూ, ఆపరేషన్లు నిర్వహిస్తూ,అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలకు ధీటుగా ప్రపంచ స్థాయి కంటి శస్త్ర చికిత్స సాంకేతిక పరిజ్ఞానాన్ని కాకినాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజు కంటి హాస్పిటల్ మేనేజింగ్ స్టాఫ్, కూటమి నాయకులు పాల్గొన్నారు...

## ఎంపీ సానా సతీష్ బాబు కృషితో కాకినాడ ఆర్ఎంసి గ్రౌండ్ వాకర్స్ కోసం పునఃప్రారంభం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజాం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 10 :- కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ఆర్ఎంసి గ్రౌండ్ వాకర్స్ కోసం ఆదివారం ఉదయం పునఃప్రారంభమైంది. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు చొరవతో వాకర్స్‌కు గ్రౌండ్ వినియోగానికి అనుమతి లభించింది.గ్రౌండ్ పునఃప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీలు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి.ఎస్.న్ . వర్మ, పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు హాజరయ్యారు. సీనియర్ సిటిజన్స్, వాకర్స్, ఆర్ఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్లు అతిథులకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సానా సతీష్ బాబు మాట్లాడుతూ, ఆర్ఎంసి గ్రౌండ్ కేవలం మైదానం మాత్రమే కాక, వేల మందికి ఆరోగ్యాన్ని అందించే ప్రదేశమని, వాకర్స్ అందరూ దీన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలని సూచించారు. వాకర్స్‌కు ప్రత్యేక ఐడి కార్డులు జారీ చేయబోతున్నట్లు తెలిపారు. అనంతరం ఐడి కార్డులను అందజేసి, వాకర్స్‌తో కలిసి వాకింగ్‌లో పాల్గొన్నారు.కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్, వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పాటుపడాలి



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 10 :- ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కాకినాడ జిల్లా అధ్యక్షుడు వమ్మి రఘురాం పిలుపునిచ్చారు. ఆదివారం కాకినాడ లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక రహదారులు భవనముల విశ్రాంతి గృహంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బాధ్యులు ప్రెసింగి ఆదినారాయణ విచ్చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరపల్లి గోపాలకృష్ణ అజెండాను సభ్యులకు వివరించారు.ఈ సమావేశంలో భవిష్యత్ కార్యచరణ పై చర్చించారు. ఆగస్టు నెలలో జిల్లావ్యాప్తంగా పాఠశాలలో ప్రజాస్వామ్యంపై రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు రఘురాం తెలిపారు. అన్ని మండలాల్లోని ప్రజాస్వామ్య పరిరక్షణఐక్యవేదిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు సమాచార హక్కు చట్టం గ్రామ సభల నిర్వహణ గురించి విస్తృత ప్రచార ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కమిటీలు బలోపేతం చేసి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా అవగాహన కల్పిస్తామని ఆదినారాయణ తెలిపారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఆసక్తి ఉన్నవారు జిల్లా బాధ్యులను సంప్రదించాలని ప్రధాన కార్యదర్శి సుందరపల్లి గోపాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రబాధ్యులు పప్పు దుర్గా రమేష్ , జిల్లా బాధ్యులు దేగల రమేష్ చొప్పెర్ల సునీల్, కే సతీష్, దండుప్రోలు నాగబాబు, అద్దంకి వెంకన్న బాబు ,మన్యం సుభద్ర , యమ్ వి వి గణేష్ మండల బాధ్యులు కె.కామరాజు , కె రామకృష్ణ, ఎ. రమణ , యమ్ శ్రీ హరిబాబు, యన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## మేలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు పాలాభిషేకం కార్యక్రమంలో గౌడ సోదరులతో బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల( నిజం చెపుతాం)బాపట్ల నియోజకవర్గం లో గౌడ్ సమాజం ఉత్సాహంతో మార్మోగింది. రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు 10 శాతం రాయితీ ప్రకటించడంతో ఆనందంలో మునిగిపోయిన గౌడ్ పెద్దలు.రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు 10 శాతం రాయితీ ప్రకటించిన సందర్భంగా బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ:- గీత కార్మిక సంక్షేమానికి ఇది చారిత్రాత్మక నిర్ణయం" అంటూ పలువురు గౌడ్ నాయకులు ప్రశంసల వర్షం కురిపించారు.కార్మికుల చెమట చుక్క విలువ తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం " అని గర్జించారు. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పూర్తి చేసుకుని రాష్ట్రాన్ని దేశంలోనే ఆర్థిక అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్న ఈ తరుణంలో గీత కార్మికుల కోసం గౌడ్ ల నుంచి వృత్తిపరమైన అవకాశాన్ని ఇంకా పెంచాలి అని ఒక ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీకి అనాదిగా అండదండలనిస్తూ పునాదిగా నిలబడిన గౌడు సంఘీల కోసం మంచి చేయాలి వారి ఆర్థిక స్థితిగతులు ఇంకా మెరుగుపరిచే విధంగా మొన్నటికీ మొన్న వైన్ షాపుల్లో కూడా ప్రత్యేకంగా మళ్ళీ టెండర్లు పిలిచి అటెండర్లో పాల్గొనే ప్రక్రియ గౌడలకి కలసిన విధానం అలాగే ఇప్పుడు బారుపాలసి తీసుకొచ్చి సుమారుగా 850 పైచిలుకు షాపుల్లో రాష్ట్రం మొత్తం గౌడ సంఘీయులకే ఇవ్వాలి అని మన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. సంవత్సరానికి పెట్టిన బార్ లైసెన్స్ అమౌంట్లో 50% డబ్బులకి ఈ లైసెన్స్ ఇచ్చే విధానం నిజంగా మన కార్మిక సంఘాలు గౌడ్లున్న కార్మిక సంఘాలు అలాగే కలుగీత కార్మిక సంఘాలు మన గౌడ్ సామాజిక వర్గం మొత్తం కూడా చాలా గొప్పగా అభివర్ణించాలి ఆనందపడాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు.చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడు కూడా బీసీ కులాలు మీద నిలబడిన పార్టీ మనం బీసీలు మనకు అండదండలు అందిస్తున్నారు కులవృత్తులని ఆర్థిక స్వలంబన కల్పించే విధంగా మనం ముందుకెళ్లాలి అని పాలసీమ మీటర్లోనే కాకుండా మేనిఫెస్టోలోనే కాకుండా అది అవలంబించిన తీరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని తెలియజేశారు.రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ:-రాష్ట్రంలో ఉన్నటువంటి గౌడ సంఘీయులు అందరూ కూడా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని ఈ ప్రభుత్వంలో 334 ఎక్సైజ్ బ్రాందీ షాపులు ఉంటే దాదాపు 340 షాపులు గౌడ కమ్యూనిటీకి ఇచ్చారు. 10% ఇప్పుడు బార్ ఫార్మసీ కూడా రాష్ట్రంలో 850 బార్లు ఉంటే 10% అంటే గౌడ సంఘీయులకి 85 షాపులు రాష్ట్రంలో ఇస్తున్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2017లో చెట్టు పన్ను ఎక్సైజ్ పన్ను దాదాపు 200 కోట్లు వసూలు చేస్తూ ఉంటే గౌడ కమ్యూనిటీకి కష్టపడి పని చేస్తున్నారు అని చెట్టు పన్ను రద్దు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిదేనని అన్నారు.అదే విధంగా 50 సంవత్సరాల నిండిన కళ్ళు గీత కార్మికులకి పెన్షన్ సౌకర్యం కల్పించి 4000 రూపాయలు ఆయన ఇచ్చారు.దాదాపు రాష్ట్రంలో 80 వేల మందికి ఈ పెన్షన్ సౌకర్యం కూడా జరిగింది. 2016లో చంద్రబాబునాయుడు గారు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆయన దాదాపు 35 కోట్లు సంవత్సరం రెండో సంవత్సరం 75 కోట్లు 105 కోట్ల రూపాయలు ఆయన కేటాయించిన ఘనత ఆయనకే తగ్గుతుంది ఆదరణ పథకం ద్వారా కల్లుగీత కార్మికులకి గౌడ కమ్యూనిటీకి అందరు కూడా ఆడవాళ్ళతో సహా సైకిల్ , సామాగ్రి కొరకు పదివేల రూపాయలు 80 వేల మందికి ఇచ్చిన ఘనత నారా చంద్రబాబునాయుడు గారిదేనని ఆయన యనలేని చేసిన సేవకి ఈరోజు బాపట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి పాలాభిషేకం చేయటం అన్నది చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.మాజీ కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తాత జయప్రకాష్, కర్పూర రామారావు, పరశా రమేష్ గౌడ్, యనమల వెంకటనారాయణ, విచారపు నాగమల్లేశ్వరరావు సహా పలువురు గౌడ్ పెద్దలు పాల్గొన్నారు.గౌడ్ సమాజం హర్షం వ్యక్తం చేస్తూ %-% "మా కష్టానికి గౌరవం ఇచ్చిన ఈ నిర్ణయం%ొ% చరిత్రలో నిలుస్తుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల్ శ్రీనివాస్ రావు, కర్పూరపు రామారావు, పరిస రమేష్ గౌడ్, మారీదు వెంకటేశ్వరరావు, కందుల బాలకోటేశ్వరరావు, సురగాని శేఖర్, కర్పూరపు వేణు, మురళి, తాతా చిన్న బాబు,కృష్ణ గౌడ్, విచారపు మునేశ్వరరావు, గుడిపల్లి సాంబశివరావు, రవి,శివ బాబు, పాములు,చలమయ్య, కేసాని వీర రాఘవులు, మరియు గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిక్కవోలు లక్ష్మీగణపతి ఆలయంలో చవితి ఉత్సవాల రాట మంచి చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు.



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్ట్10 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలులో రాబోవు వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల చేతుల మీదుగా రాట మంచి చేయడం జరిగింది.ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బిక్కవోలులోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం అత్యంత సుప్రసిద్ధ ఆలయం దేశ విదేశాల్లోని తెలుగు వారందరూ ఈ ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటూ ఉంటారని,వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పనులు ప్రారంభించడం కోసం ఈ రోజు రాట మంచి చేయడం జరిగిందని,భారతీయ సంస్కృతిని కాపాడాలని ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తుందని,అందులో భాగంగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే సత్సంకల్పంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని,దీనికి గ్రామస్తులు కూడా పెద్ద ఎత్తున సహకారం చేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ఆలయ నిర్మాణం చేసిన తర్వాత ఇక్కడ మౌళిక సదుపాయాల అవసరం ఏదైతే ఉందో వాటిని కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడంతో పాటు ఈ గ్రామంలోనే ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం తో పాటు గొల్లల మామిడాడలోని కోదండరామ స్వామివారి ఆలయం, సూర్యనారాయణ స్వామివారి ఆలయం వీటన్నిటినీ కలిపి ఒక క్లస్టర్ గా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు వెళుతున్నామని,ఇవన్నీ కార్యక్రమాలు ఆ లక్ష్మీ గణపతి ఆశీస్సులతో పూర్తి కావాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు,బిక్కవోలు గ్రామ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025

కాకినాడ, ఆగస్టు టెన్ 10 (నిజం ప్రతినిధి):ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025 లో భాగంగా శనివారం కాకినాడ క్రీడా మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లో క్వాటర్ ఫైనల్స్ లో భాగంగా నాలుగు మ్యాచులు జరిగాయి. శనివారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచులకు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జోనల్ ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి బ్రిగేడియర్ రాకేష్ శర్మ ఆవాస్తి లు ముఖ్య అతిథులుగా హాజరై మ్యాచులను వీక్షించారు. జార ండ్ వెర్సెస్ పంజాబ్ జట్ల మధ్య జరిగిన మ్యాచును ప్రారంభించి ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారుక్వాటర్ ఫైనల్ మ్యాచ్ వివరాలు,-ఒడిస్సా వెర్సెస్ హర్యానా జట్ల మధ్య జరిగిన మ్యాచులో హర్యానా



4-1 స్కోరుతో విజయం సాధించింది. -చతిస్గడ్ వెర్సెస్ మధ్యప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఇరుజట్లు 1-1 గోల్స్ నమోదు చేయగా షూట్ అవుట్ లో చతిస్గడ్ 2-1 స్కోరుతో విజయం సాధించింది. -జార ండ్ వెర్సెస్ పంజాబ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో జార ండ్ 3-1 స్కోరుతో విజయం సాధించింది. -ఉత్తరప్రదేశ్ వెర్సెస్



మహారాష్ట్ర జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఉత్తర ప్రదేశ్ 2-1 స్కోరుతో విజయం సాధించింది. జిల్లా క్రీడ అభివృద్ధి అధికారి బి. శ్రీనివాస్ కుమార్, రాష్ట్ర హాకీ సంఘ కార్యదర్శి హర్షవర్ధన్, సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు, కోశాధికారి పి.తామస్ పీటర్, భవాని శంకర్ ఈ మ్యాచులను పర్యవేక్షించారు.

## టూ వీలర్ మెకానిక్ అధ్యక్షులు,కొండలరావు, మర్యాదపూర్వకంకలిసి శాలువాతో సన్మానం

### - భద్రాచలం టూ వీలర్ మెకానిక్ యూనియన్

భద్రాచలం ఆగస్టు 10(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఖమ్మం టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు భద్రాచలం రావడం జరిగింది.మన భద్రాచలం టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు అయిన ఆకుల ప్రదీప్, కొండలరావు,నిమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శ్రీ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి లడ్డు ప్రసాదం మరియు తలంబ్రాలు అందించడం జరిగింది.ఇరువురు కలిసి మెకానిక్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన భద్రాచలం టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శంకర్ సింగ్, గౌరవ సలహాదారు సుందర్ రెడ్డి, రాంబాబు,అధ్యక్షులుఆకుల ప్రదీప్ ,సెక్రటరీ కుమార్,ట్రెజరీ రాంప్రసాద్ సభ్యులు,శివ, మంగీలాల్,భాను, పాల్గొనడంజరిగింది.

